# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–2 2, జనవరి, 2015

నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ మాదిరిగానే సుల్తాన్ బజార్ లోని హనుమాన్ వ్యాయమ శాల నిర్వహిస్తున్న స్థలాన్ని కూడా వ్యాయామ శాల పేరుమీదనే రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. హనుమాన్ వ్యాయామ శాల అధ్యక్షుడు, ఎంపి వి.హనుమంతరావు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా ఈ విషయం వెల్లడించారు. ఎగ్జిబిషన్, వ్యాయామశాలలు నిజాం కాలం నుండి హైదరాబాద్‌లో ఉన్నాయని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగం అయ్యాయని ముఖ్యమంత్రి చెప్పారు. వాటికి ఇచ్చిన స్థలం లీజు అగ్రిమెంట్ ప్రకారం ఉండటం వల్ల అభివృద్ధి పనులు చేసుకోవడం ఆయా సంస్థలకు కష్టమైందని వివరించారు. ఈ రెండు సంస్థల పేరు మీద వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

-----------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం